ప్రజల మాట ప్రగతి బాట

బాన్సువాడ నియోజకవర్గం

# మొదటి నుంచి అండగా ఉంది బంజారాలు..



కట్టకింది తండాలో స్పీకర్ పోచారానికి మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు



ప్రచారంలో పాల్గొన్న స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

- **స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి**
- **పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పోచారం**

నస్రుల్లాబాద్, నవంబర్ 8 : రాజకీయంగా తనకు మొదటి నుంచి అండగా ఉంది బంజారాలేనని బీఆర్ఎస్ పార్టీ బాన్సువాడ నియోజక అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. నస్రుల్లాబాద్ మండలంలోని రాజేశ్‌తండా, హాజీపూర్, కట్టకింది తండా, ఎల్కచెట్టు తండా, సంగం, సంగం తండా, అంకోల్ తండా, అంకోల్, అంకోల్ క్యాంపు, అంకోల్ న్యూ క్యాంప్, కంశెట్‌పల్లి, నాచుపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. మహిళలు మంగళహారతులతో పోచారానికి స్వాగతం పలికారు. నాచుపల్లిలో భారీ బైక్ ర్యాలీతో యువకులు, గ్రామస్తులు, నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో బంజారాల భూములు ఎక్కువ మెట్ట ప్రాంతాల్లో ఉన్నాయి. తాను మొదటి సారి శాసన సభ్యుడిగా అయినప్పటి నుంచి బంజారాల మీద ప్రేమతో వ్యవసాయం చేయడానికి అవసరమైన సహకారాన్ని అందించానన్నారు. అంకోల్ క్యాంపు నుంచి హాజీపూర్ గ్రామం వరకు రూ.12 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాకనే తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి బంజారాలకు స్వయం పరిపాలన అందించిందన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో 2100 మంది గిరిజనులకు 4000 ఎకరాల పోడు పట్టాలను అందించామన్నారు. మిగిలిన పోడు భూముల రైతులకు కూడా పట్టాలు అందుతాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి గ్రామంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులను చేయించానని తెలిపారు. గ్రామాల్లో ప్రతి గల్లీకి సీసీ రోడ్లు వేయించానని చెప్పారు. కుల సంఘాలకు భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేశానన్నారు. కాంగ్రెస్, బీజేపీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో పథకాలు అమలు చేయకుండా ఇక్కడ మాత్రం ఇస్తామని అబద్దాలు ఎలా చెబుతున్నారన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, ఎంపీపీ విఠల్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్, జడ్పీటీసీ సభ్యురాలు జున్నూబాయి, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు మాజిద్, సర్పంచులు అంజయ్య, బద్యా, లక్ష్మి, సాయిలు, రాము, విజయ, విండో చైర్మన్లు సుధీర్, శ్రీనివాస్, గంగారాం, మారుతి నాయకులు పాల్గొన్నారు.

**పోచారానికి మద్దతుగా జోరందుకున్న ప్రచారం**

బాన్సువాడ రూరల్/కోటగిరి/బాన్సువాడ టౌన్/వర్ని/బాన్సువాడ, నవంబర్ 8 : బీఆర్ఎస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ అభ్యర్థి స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బుధవారం మండలంలోని ఇబ్రహీంపేట్, తాడ్కోల్, బోర్లం, కొల్లూరు, హన్మాజీపేట్, కొయ్యగుట్ట, బోర్లం క్యాంపు, తిర్మలాపూర్, దేశాయిపేట్ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు వివరించారు. ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ దొడ్ల నీరజ, జడ్పీటీసీ పద్మ, ఏఎంసీ చైర్మన్ నెర్రె నర్సింహులు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు మోహన్‌నాయక్, రాజేశ్వర్ గౌడ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి, బుడ్మి సొసైటీ మాజీ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్, నాయకులు నారాయణరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకటరమణ, భూనేకర్ ప్రకాశ్, సాయి లు యాదవ్, బండి పండరి, శ్రీనివాసరెడ్డి, దేవేందర్‌రెడ్డి, మన్నెచిన్న సాయిలు, కార్యకర్తలు పాల్గొన్నారు. కోటగిరిలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అనిల్ కులకర్ణి, కూసిద్దూ, హౌగిరావుపటేల్, బర్ల మధు తదితరులు ఉన్నారు. బాన్సువాడ పట్టణం వినాయకనగర్‌లో రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ దుద్దాల అంజిరెడ్డి, స్థానిక కౌన్సిలర్ దొన్కంటి వెంకటేశ్, నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. వర్ని మండలంలోని పాత వర్ని, సత్యనారాయణపురం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు కల్లాలి గిరి, వెలగపూడి గోపాల్, వంకా నగేశ్, పెనుమర్తి శ్రీహరి, పాత వర్ని గ్రామంలో సంతోష్ కులకర్ణి, ఎంబడి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు. బాన్సువాడ పట్టణంలో పోచారం శ్రీనివాసరెడ్డికి మద్దతుగా రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ డాక్టర్ అంజిరెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. కుల మతాలు, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందాలంటే పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కౌన్సిలర్ రమాదేవి, బీఆర్ఎస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు అనిత, అనిల్, ముదిరెడ్డి విఠల్ రెడ్డి, జలపతిరెడ్డి, పుండరి మేస్త్రీ, సంతోష్‌రెడ్డి, వీరారెడ్డి, శ్రీనివాస్, సంతోష్ తదితరులు ఉన్నారు.



కోటగిరిలో ప్రచారం చేస్తున్న రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి



బాన్సువాడలో ప్రచారం చేస్తున్న రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ అంజిరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి



పాత వర్నిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## నేడు బాన్సువాడ మండలంలో స్పీకర్ ప్రచారం

బాన్సువాడ, నవంబర్ 8 : బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, రాష్ట్ర శాసనసభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి గురువారం బాన్సువాడ మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. 9 గంటలకు కొయ్యగుట్ట, 10 గంటలకు బోర్లం క్యాంపు, 11 గంటలకు జేకే తండా, 12 గంటలకు కృష్ణానగర్ తండా గ్రామాల్లో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు.

## సాదాసీదాగా సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న అధికారులు

రుద్రూర్, నవంబర్ 8 : మండల కేంద్రంలోని మండల సమీకృత భవనంలో ఎంపీపీ అక్కపల్లి సుజాతానాగేందర్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు నివేదికలతో హాజరయ్యారు. చిక్కడ్‌పల్లి, రాణంపల్లి, సులేమాన్‌నగర్, రాయకూర్, రాయకూర్ క్యాంపు, సిద్ధాపూర్ గ్రామాలకు సంబంధించి పీహెచ్‌సీ రుద్రూర్ మండలానికి అనుసంధానం చేయాలని కోరారు. మండలంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, అధికారులు చర్యలు తీసుకోవాలని సర్పంచులు కోరారు. విద్యుత్ స్తంభాల ఏర్పాటు పూర్తి చేశామని, ఇంకా ఎక్కడైనా విరిగిన, వంగిన స్తంభాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని విద్యుత్ శాఖ ఏఈ తెలిపారు. అనంతరం ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు నివేదికలను చదివి వినిపించారు. సమావేశంలో జడ్పీటీసీ నారోజి గంగారాం, వైస్‌ఎంపీపీ సాయిలు, ఎంఈవో శాంత కుమారి, ఎంపీడీవో బాలగంగాధర్, కోఆప్షన్ సభ్యుడు మస్తాన్, అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ కార్యకర్తలు

**గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి**



బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ కార్యకర్తలకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

కోటగిరి, నవంబర్ 8 : కోటగిరి మండలం కొత్తపల్లి బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సుదర్శన్ ఆధ్వర్యంలో అదే గ్రామానికి చెందిన 25 మంది బీజేపీ కార్యకర్తలు స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్బంగా బీజేపీ కార్యకర్తలకు గులాబీ కండువా వేసి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలువురు యువకులు మాట్లాడుతూ.. బీజేపీ మాటలు నమ్మి ఇన్నాళ్లు మోసపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని వారు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు కోటగిరి సుదర్శన్, అశోక్‌రెడ్డి, శంకర్‌గౌడ్, పార్టీ మండల కన్వీనర్ ఎజాజ్‌ఖాన్, కిరణ్‌గౌడ్, యువకులు హన్మాండ్లు, సంజయ్, రేణి సంజీవ్, అశోక్, బాలయ్య, విష్ణు, గణేశ్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## మేమంతా స్పీకర్ పోచారం వెంటే

**స్పీకర్‌కు ఏకగ్రీవ తీర్మాన పత్రం అందజేసిన బాన్సువాడ స్వర్ణకారుల సంఘం సభ్యులు**



బాన్సువాడలో స్పీకర్ పోచారానికి ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని అందజేస్తున్న దుర్కిగ్రామానికి చెందిన పద్మశాలీ సంఘం సభ్యులు

బాన్సువాడ, నవంబర్ 8 : బీఆర్ఎస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డిని బాన్సువాడ పట్టణానికి చెందిన పద్మశాలీ సంఘం సభ్యులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్వర్ణకారుల సంఘం సభ్యులు స్పీకర్ పోచారానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. మేమంతా పోచారం వెంటే ఉంటామని, ఈ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఓట్లు వేస్తామని తీర్మాన పత్రాన్ని స్పీకర్ పోచారానికి అందజేశారు. తమ పార్టీ బీఆర్ఎస్ అని, మా గుర్తు కారు అని నినాదాలు చేశారు. స్పీకర్‌ను కలిసిన వారిలో స్వర్ణకారుల సంఘం బాన్సువాడ పట్టణ అధ్యక్షుడు శ్యాంసుందరచారి, కార్యదర్శి ప్రవీణ్‌చారి, కోశాధికారి గజానంద్, ఉపాధ్యక్షుడు మధుచారి, ప్రభాకర్‌చారి, అంజయ్యాచారి, బోధర్ రాజు తదితరులు ఉన్నారు.

## ఫుడ్ సైన్స్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్

రుద్రూర్, నవంబర్ 8 : రుద్రూర్ మండలంలోని ఆహార శాస్త్ర సాంకేతిక కళాశాలలో ఈ నెల 15న స్పాట్ అడ్మిషన్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కల్పన తెలిపారు. ఇంటర్‌లో ఎంపీసీ, బైపీసీ కోర్సు పూర్తి చేసిన విద్యార్థుకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఎంసెట్ ఎంట్రెన్స్ రాయని వారికి కూడా అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఈ నెల 15న హాజరు కావాలని తెలిపారు.